Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 292 12 గురువారం, డిసెంబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00

## కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస !!

ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోందిచేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలుమీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ



2 లో

## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

### కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్11 (తెలంగాణ సమాజం):**

వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరఫు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమన్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా ...



మిగతా 2 లో

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్



2 లో



మిగతా 6 లో

రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు

## తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు

డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్

ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు

తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు

మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్11(తెలంగాణ సమాజం):**

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు%ఔ%ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ.



మిగతా 6 లో

## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

### సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం

### శరద్ పవార్ తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబర్11 (తెలంగాణ సమాజం):**

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

## వరంగల్ అడవుల్లోకి పెద్దపులి



### అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు

**వరంగల్, డిసెంబర్11 (తెలంగాణ సమాజం):**

చుట్టూరా పచ్చదనం, ఎత్తైన గుట్టలు, ఎన్నో వృక్షజాతులు, మరెన్నో వన్యప్రాణులు మరోవైపు గోదావరి పరవళ్లు ప్రకృతి రమణీయతతో ఉమ్మడి వరంగల్ అభయారణ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఏటూరునాగారం, పాకాల అరణ్యం ఒకప్పుడు పెద్ద పులులకు ఆవాసం. ఇప్పుడు మరోసారి దాని అలికిడి కనిపించింది. ఓరుగల్లు అటవీ ప్రాంతంలో ఆహారానికి సరిపడా వన్యప్రాణులు, తాగునీరు, సేద తీరేందుకు అనువైన అటవీ ప్రాంతం పెద్ద పులులను సాదరంగా ఆహ్వానించింది. మహారాష్ట్రల్లోని తాడోబా, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వుల్లో పులుల సంఖ్య ఎక్కువైంది. అక్కడ ఆహార కొరత ఉండడంతో గోదావరి, ప్రాణహిత తీర ప్రాంతాలు దాటి మనవైపు వస్తున్నాయని అటవీ అధికారులు తెలిపారు. ఇక్కడి అడవుల్లో శాకాహార జంతువులు అధికంగా ఉండడం, పచ్చదనం ఎక్కువ ఉండడంతో కలిసివస్తోంది. ఛత్తీస్‌గఢ్ కీకారణ్యం నుంచి పెద్దపులి వరంగల్‌లోకి ప్రవేశించింది. ములుగు జిల్లా వెంకటాపురం మండరం చెలిమల, డోలి అభయారణ్యం మీదుగా కొత్తుగుంపు, బోదాపురం అటవీ మార్గంలో

తెలంగాణ సమాజం

# సంపాదకీయం

## మానవాళిని కబళిస్తున్న కర్బన ఉద్గారాలు ..

కర్బన ఉద్గారాలు అనేక రకగాల అనర్థాలకు హేతువు అవుతున్నాయి. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం..ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా, వాతావరణ సమతుల్యత రోజు రోజుకు మరింతగా దెబ్బతింటోంది. ఈ కర్బన ఉద్గారాల వల్ల భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్య రాజ్యసమితి సదస్సు (యుఎన్ సిసిడి) ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం..గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ నివేదిక హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి. కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చు కోవడం లక్ష్యంగా నిర్దేశిరచుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభు త్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం.

# 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ, డిసెంబర్11 (ఆర్ఎన్ఎ): 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మూడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్‌ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం యువ శాస్త్రవేత్తలను ప్రేరేపించడంతో పాటు అంతరిక్షరంగంలో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం. చంద్రయాన్-1తో చంద్రుడిపై తొలిసారిగా నీటిజాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్-3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా ఇస్రో నిలిచింది. భారత్ స్పేస్ స్టేషన్ సైతం గర్వకారణంగా నిలువనున్నది. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనల్లో భారత దేశ స్థానాన్ని సుస్థిరం చేయనున్నది.

# వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి

కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, డిసెంబర్11(తెలంగాణ సమాజం):** చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేసి సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది. ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పించన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పించన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు. హైడ్రా పేరిట హంగామా సృష్టించి నిరుపేదలకు నిలువ లేకుండా చేసిన పాపం మీ కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. మూసీ బ్యూటిఫికేషన్ పేరిట మీ లక్షన్నర కోట్ల లూటిఫికేషన్ ప్లాన్ కూడా బట్టబయలైంది. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీల నిర్మాణం పూర్తయినా కూడా, ఈ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు టార్గెట్ పెట్టడం మూసీలో మీ మూటల వేటకేనని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. కనికరం లేని ముఖ్యమంత్రి ఆదేశాలతో.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతలకు కేరాఫ్ గా మారితే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. కన్నీళ్లొచ్చినా బాధితులు తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకుని హైడ్రా, మూసీ బాధితుల వరకూ అందరినీ కడుపులో పెట్టుకుని కాపాడే రక్షణ కవచం.. తెలంగాణ భవన్ అనే విషయాన్ని మీరు కూడా గుర్తుపెట్టుకుంటే మంచిది. ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చిచంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలుచేయడం దిగ్భ్రాంతికరం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది. ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం బలవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించింది. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే.. 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా.. అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవిచ్చింది. ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయింది. గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను 1100 కోట్ల నుంచి 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట. ఈ స్కాములే తాచుపాములై మీ కాంగ్రెస్ ను వెంటాడటం ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇక ఎప్పుడు చూసినా రాజ్యాంగ విలువలు వల్లెవేసే మీకు, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిదికి లబ్ది చేకూర్చిన సీఎంను తప్పించే దమ్ముందా అని తెలంగాణ సమాజం పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నా. ఓవైపు సీఎంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మీకు రాజ్యాంగాన్ని తాకే నైతిక హక్కు కూడా లేదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణకు అంధకారమేనని చేతల ద్వారా నిరూపించిన మీ పార్టీని చరిత్రే కాదు.. భవిష్యత్తు కూడా క్షమించదు. ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య, భవ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ఒకప్పుడు బలిదేవత అని సోనియాగాంధీని తిట్టిపోసి, ఇప్పుడు చిల్లర పన్నాగాలకు తెరలేపాడు. తలరాతలు మారుస్తానని గద్దెనెక్కి తెలంగాణ తల్లిని, తెలంగాణ అస్థిత్వ ఆనవాళ్లను మార్చే కుటిల యత్నాలకు పాల్పడుతున్నాడు. ఈ నీచమైన, భావదారిద్ర్య చర్యలు భవిష్యత్తులో మీ పార్టీ మెడకే చుట్టుకోవడం ఖాయమని స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాను. గత పదేళ్లు మేము తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పనికి మాలిన ఆలోచనలు చేయలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడు. అందులో భాగంగానే కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ ని అధికార చిహ్నం నుంచి తొలగించాడు. తాజాగా తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ తల్లిని తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్ర చేశాడు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం-అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో తెలంగాణ సమాజం యావత్తు వ్యతిరేకించినా, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్టింపజేశాడు. ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో ఈ విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోండి. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అంటే గౌరవం ఉన్నప్పటికీ కేవలం రేవంత్ రెడ్డి చేసిన ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రతి స్పందనగా అసలైన తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉన్నది. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్ కు సకల మర్యాదలతో సాగనంపుతామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నాను. మీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ ను మీ ముఖ్యమంత్రి ఇకనైనా మానుకుంటే మీకే మంచిది. చేతనైతే హామీలు అమలుచేయండి, లేదంటే తెలంగాణ ప్రజల ముందు లెంపలేసుకుని క్షమాపణలు కోరండి. అంతేకానీ, మేము పదేళ్లలో పెంచిన రాష్ట్ర సంపదను దోచుకుని, ఘనమైన తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను చెరిపేస్తామంటే సహించేది లేదు. మళ్లీ తెలంగాణను దశాబ్దాల సంక్షోభంలోకి నెట్టివేసి చేతులు దులుపుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు.

# గుమ్మడిదొడ్డి గ్రామ శివారు పొలంలో గుర్తు తెలియని జంతువు కాలి జాడలు.

## భయాందోళనలో గ్రామస్తులు

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి 11**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని గుమ్మడిదొడ్డి గ్రామ శివారులోని పొలంలో గుర్తుతెలియని జంతువు కాలి ముద్రలు దర్శనమిచ్చాయి. వివరాల్లోకి వెళితే గుమ్మడిదొడ్డి గ్రామానికి చెందిన ఎట్టి దేవదాస్ అనే రైతు తన పొలానికి తడికట్టి మరుసటి రోజు ఉదయం పొలాన్ని చూడడానికి వెళ్ళాడు ఆ పొలంలో ఏదో తెలియని పెద్ద జంతువు అడుగుజాడను గుర్తించాడు. ఇది పెద్ద పులి అడుగుజాడలు కావచ్చు అనుకుని భయభ్రాంతులకు చెంది వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. వెంటనే అటవీ శాఖ అధికారులు స్పందించి అసలు అది ఏ జంతువు అడుగులో గుర్తించడానికి ప్రయత్నించారు. అనంతరం అదొక' హైనా'అనే జంతువు అని గుర్తించారు. దీనివలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని స్థానికులకు తెలియజేశారు. ఏజెన్సీ గ్రామాలలో ఏదో ఒకచోట పులి సంచారం జరుగుతుందని వార్తలు నిత్యం వినిపించడంతో ఇది కూడా పులి అయిఉండొచ్చని స్థానికులు భయపడ్డారు. కానీ అటవీశాఖ అధికారులు అది హైనా అని చెప్పడంతో స్థానిక ప్రజలు రైతులు ఊపిరి పీల్చుకున్నారు.





# ఎస్సి వర్గీకరణ తక్షణమే చేపట్టాలని జ్యుడిషియల్ ఏకసభ్య కమీషన్ కు వినతి పత్రం అందుచేత

## ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

**నల్లగొండ తెలంగాణ సమాజం ప్రతినిధి:**

ఎస్సి వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన జ్యుడీషియల్ ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కి నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అమలు చేయాలని ఎస్సీ లోని 59 ఉపకులాలకు రాజ్యాంగ ఫలాలు ప్రాథమిక హక్కులు జనాభా నిష్పత్తి ప్రకారంగా అన్ని కులాలకు సామాజిక న్యాయం జరగాలని అందుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ వెంటనే తెలంగాణలో వేగవంతం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి యాదాద్రి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎం ఈఎఫ్ మాదిగ మహిళా సమాఖ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలిసి మాట్లాడి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ,బి శ్రావణ్ మాదిగ,కె జహంగీర్ మాదిగ, కె కుమార్ మాదిగలతో పాటు పలువురు యాదాద్రి భువనగిరి, సూర్యాపేట . నల్లగొండ జిల్లాల నుండి తరలివచ్చిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు పాల్గొనడం జరిగింది.





# రెండు లక్షల విలువ చేసే గుట్కా పట్టివేత-కల్వకుర్తి పోలీస్

**నాగర్ కర్నూల్ తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 11**

కల్వకుర్తి మండలం లో తేదీ: 11.12.2024 రోజు సాయంత్రం అందాజ 4:30 గంటల సమయంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పి అయిన గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మరియు కల్వకుర్తి డీఎస్పి అయిన పి. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నాగార్జున, సబ్ఇన్స్పెక్టర్ జి. మాధవరెడ్డి మరియు సిబ్బంది ఎండి నజీర్, చిరంజీవి, సహకారంతో కలిసి కల్వకుర్తి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా లో వాహనాల తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ చౌరస్తా వైపు నుండి వస్తున్న ఒక ఆటోను ఏపీ 22 వై 6310 నడుపుతున్న వ్యక్తి పోలీసు వారిని చూసి ఆటోను వెనక్కి తిప్పి వేగంగా పారిపోతుండగా దానిని పట్టుకొని డ్రైవర్ ను విచారించగా తన పేరు సిద్ది గారి నరసింహ తండ్రి పెంటయ్య , వయస్సు:35 సం,లు , వృతి:ఆటో డ్రైవర్, కులం: ఎస్సీ -మాదిగ కర్కల్ పహాడ్ గ్రామం , కడ్తాల్ మండలం , రంగారెడ్డి జిల్లా., అని తెలిపినాడు తర్వాత ఆటోను తనిఖీ చేయగా ఆటో కు సంబందించినట్టి డాకుమెంట్స్ సరిగ్గా చూపించలేదు, మరియు ఆటో లో ఏమీ ఉన్నాయని విచారించగా సరియైన సమాదానం రాకపోవడం చేత అందులోని సంచులలో నిషేదిత పొగాకు గుట్కలకు సంబందిన్చినట్టి సంచులు ఉండటం చేత వాటికి సంబంచిన రషీద్ లు, బిల్లులు ఎటువంటివి చుపించాలేకపోవడం జరిగింది. దాని వలన వాటిని పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి స్వాధీన పరుచుకొని డ్రైవర్ అయిన సిద్ధిగారి నరసింహ తండ్రి పెంటయ్య ను విచారించగా అతని యజమాని అయిన ఆమనగల్ మండల కేంద్రానికి చెందిన క్రాంతి కుమార్ యొక్క ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిషేధించిన గుట్కా బస్తాలను కల్వకుర్తి లోని దుకాణంలలో ఇవ్వడానికి వస్తుండగా పోలీస్ వారు పట్టుకున్నారు అని తెలిపినాడు . తరవాత గుట్కాలు సంచులు మరియు డ్రైవర్ ను తీసుకు వచ్చి కేసు నమోదు చేయనైనది. స్వాధీనము చేసుకొన్న వాటి వివరములు సాగర్ , 2.విమల్ , 3. ఆర్ ఆర్, 4.నవరతన్ పాన్ మసాలా పాకెట్స్ %-% మొత్తం వీటి విలువ .200000 రూపాయలు ఉంటుంది విచారణలో తెలిసింది.



# వాజేడు జడ్పీ హైస్కూల్లో సీఎం కప్ ఆటల పోటీలు.

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి.11**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని వాజేడు ( జడ్పీహెచ్ఎస్) జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బుధవారం సీఎం కప్ ఆటల పోటీలను వాజేడు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందస్తు జాగ్రత్తల కోసం పల్లె దావకాన వైద్యురాలు ధ్యాన ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, లకం పాఠశాల పి.ఈ.టి.ఆశా కార్యకర్తలు దేవి, శాంత, కుమారి,లక్ష్మి మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నేడు 12న చలో హైదరాబాద్ !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 11**

సిఐటియు పిలుపు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం రోజు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తల్లి వెళ్లాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి , జాంగిర్ కురుమయ్యలు జిల్లా అధ్యక్షురాలు సరోజ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జిరినాబేగము కలిసి వినతిపత్రం ఇస్తూ అనుమతి కోరారు. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ స్కీం వర్కర్లకు ,అసంఘటిత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 18000 వేల జీతం ఇస్తామని పర్మనెంట్ చేస్తామని అంగన్వాడీలకు పిఎఫ్ ,ఈఎస్ఐ, బోనసు ,గ్రాటివిటీ, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పిస్తామని అంత్యక్రియలకు 50 వేలు ,ప్రమాద బీమా 10 లక్షలు , రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు ఇస్తామని వాగ్దానం అమలు చేయలేదని వారికి ఏడు నెలల జీతాలు బకాయి కలవని తక్షణమే చెల్లించాలని, ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రోజు చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని సిఐటియు జిల్లా కార్యదర్శి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సరోజలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



# రిజర్వేషన్ సాధనకై దీక్ష స్థానిక సర్పంచ్ ఎలక్షన్లు ఎస్సి రిజర్వేషన్ చేయాలి.....గ్రామం వేలికి చర్ల, మండల్ బూతుపూర్

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 11**

భూత్పూర్ మండలం ఎల్కిచర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిజర్వేషన్ చేయాలని స్వతంత్రం ఏర్పడిన నాటి నుండి ఇంతవరకు ఆ గ్రామానికి రిజర్వేషన్ ఇవ్వలేదు రాబోయే ఎలక్షన్ లో అయినా రిజర్వేషన్ కల్పించాలి అంటూ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎల్కిచర్ల నుండి ర్యాలీగా బయలుదేరి భూత్పూర్ చౌరస్తా అంబేద్కర్ స్టాచ్ దగ్గర దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ అయినంతవరకు పోరాటం చేస్తామని గత నాలుగు నెలల నుండి కింది స్థాయి అధికారుల నుండి జిల్లా కలెక్టర్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది మా గ్రామానికి రిజర్వేషన్ వచ్చినంతవరకు మా ఈ పోరాటం ఆపమని మాకు మద్దతు ప్రజాసంఘాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాము రిజర్వేషన్ రాకుంటే మా గ్రామంలో దళితులము మేము ఓటు హక్కును వినియోగించుకోమని అవసరమైతే ఎన్నికల బహిష్కరణ కూడా చేస్తామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు, యాదయ్య, అంజయ్య, మల్లేష్, మన్యం, నరేందర్, మహిళలు గ్రామ పెద్దలు యువకులు, గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు




# డ్రగ్స్ పట్ల విద్యార్థులుఅప్రమత్తంగా ఉండాలిఆమాఅమ్మారినితరిమికొట్టాలి

## యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోండి ఉత్తమ ఫలితాలు సాధించండి ఏ ఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 11:**

ఖమ్మంసమాజాన్ని డ్రగ్స్ మహమ్మారి పట్టిపీడిస్తుందని, వీటి పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు, ముస్తఫా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రమేష్ లు అన్నారు. బుధవారం కళాశాలలో టెలి మానస్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి మానసిక ఒత్తిడలకు గురికాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఆరోగ్యపరంగా గాని మానసికపరంగా గాని ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే తెలీ మనసు టోల్ ఫ్రీ 14416 నెంబర్ కు కాల్ చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్య పై దృష్టి సారించి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. 90 రోజుల యాక్షన్ ప్లాన్.ప్రకారంగాచదువుకున్నట్లయితే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ స్టూడెంట్ కౌన్సిలర్ కే భరత్ కుమార్ జి లావణ్య లెక్చర్లను సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ సంయుక్తఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహణ

## రక్తదానంచేసినఅయ్యప్పభక్తులు అభినందనీయులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ

**ఖమ్మం డిసెంబర్ 11:**

దీక్షలో ఉన్న స్వామి అయ్యప్ప భక్తులు మొదటిసారిగా రక్తదానం చేయడం అభినందనీయమని కనీ విని విరుగని రీతిలో ఖమ్మం జిల్లాలో అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప స్వాములు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజం అభ్యున్నతి కోసం రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక వీడియోస్ కాలనీలోని శ్రీతాంద్ర అన్న ప్రసాదం కేంద్రంలో శ్రీ రాంప్రసాద్ గురూజీ, ఖమ్మం లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంప్రసాద్ గురూజీ గత కొన్ని సంవత్సరాలుగా అకుంఠత దీక్షతో ప్రతి ఏటా దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తులకు లేదనుకుండా తమ కేంద్రానికి వచ్చిన వారికి అన్నదానం చేయడం ఎంతో గొప్ప కార్యక్రమమని అన్నారు. మేము అడిగిన వెంటనే రక్తదాన శిబిర నిర్వహణకు మాతో కలిసి ముందుకు రావడం వారి గొప్ప గుణానికి నిదర్శనం అని అన్నారు.ఈ సందర్భంగా దాదాపు 20 మంది అయ్యప్ప భక్తులు స్వచ్ఛందంగా తమ రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు దానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ నిర్వాహక సభ్యులు డాక్టర్ రాఘవరెడ్డి, డిపిసి రావు, విశ్వేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంకయ్య, హాలీం డాక్టర్ సందీప్ ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ సమాజం

# తెలంగాణప్రభుత్వంతెలుగుమీయుం నుండిఇంగ్లీష్ మీడియంనకుమార్పు





**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 11**

ఖమ్మం.తెలంగాణ ప్రభుత్వం తెలుగు మీడియం నుండి ఇంగ్లీష్ మీడియంనకు మార్పు చేసినందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంపొందించడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ ప్రవేశపెట్టడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం నాడు ఖమ్మం మండలంలోని ఏ గొల్లగూడెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న బాల బాలికల ఉద్దీపకం వర్క్ బుక్ లోని తెలుగు గణితం పదాలను పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వారి చేత చదివించిన అనంతరం మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ప్రాథమిక ఆశ్రమ పాఠశాల, జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఇంగ్లీషులో చదవడం, రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో వెనుకబడుతున్నట్లు నా దృష్టికి వచ్చినందున, ఎస్జిటి ఉపాధ్యాయులచే వంద రోజుల ప్రణాళిక ద్వారా ఈ ఉద్దీపకములు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం తప్పనిసరిగా పిల్లల చేత ఉద్దీపకం వర్క్ బుక్ పాఠ్యం శాలను తప్పనిసరిగా చేయించాలని, విద్యార్థులు తమంతట తామే నేర్చుకునే విధంగా చూడాలని, బాగా వెనుకబడి ఉన్న పిల్లలను గుర్తించి వారిని దగ్గర కూర్చోపెట్టుకొని ప్రతి అంశం వారికి అర్థమయ్యే రీతిలో రాసి చూపించాలని, అనంతరం వారి చేత రాయించి పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలని అన్నారు. జిపిఎస్ పాఠశాలల్లో పిల్లల యొక్క విద్య అనే పునాది గట్టిపడినప్పుడే పై తరగతులకు వెళ్ళినప్పుడు ఎటువంటి భయం లేకుండా పిల్లలు తప్పనిసరిగా విద్య అనేది నేర్చుకుంటారని, అందుకు సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. అనంతరం ఉద్దీపకంలోని ఇంగ్లీషు గణితం పదాలను ఒక్కొక్క విద్యార్థిని లేపి వారి ద్వారా తెలుసుకొని బోర్డుపై రాసి ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా అర్థమయ్యే విధంగా నేర్చుకొని పై తరగతులకు వెళ్ళినప్పుడు ఎటువంటి బెదురు లేకుండా చదవగలుగుతారని ఆయన అన్నారు. అలాగే పాఠశాలలో మెనూ ప్రకారం ప్రతిరోజు తాజా కూరగాయలతో భోజనాలు పెట్టాలని, వంట సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన జరగవలసిన ప్రమాదం జరిగిపోతుందని, అందుకు వంటగది శుభ్రంగా ఉంచుకొని పరిశుభ్రతను పాటించి వంట చేయాలని, అలాగే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి విద్యార్థుల యొక్క మంచి చెడ్డలు చూడాలని, ఉదయం సాయంత్రం తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, పదవ తరగతి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి అందరూ 10 పై 10 రిజల్ట్ వచ్చేలా శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థినీలతో కూర్చొని భోజనం చేసి, ప్రతిరోజు కొత్త మెనూ ప్రకారము భోజనము అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఆర్షవో గురుకులం నాగార్జున రావు, పాఠశాల హెచ్ఎం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రగ్ జోళ్ యాత్రకు వీర నారి మణులసంఘీభావం

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో.డిసెంబర్ 11:**

ప్రజా రగ్ జోళ్ యాత్రకు వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు జిల్లా పరిషత్ సెంటర్ లో సంఘీ భావం ప్రకటించారు. ఈనెల 8వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో ప్రారంభమైన ప్రజా రగ్ జోళ్ యాత్ర బు ద వారం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సెంటర్ కు చేరుకోగా సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి బి. జ్యోతి లు స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బీ అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు స్పందన, త్రివేణీ, భవాని, విజయలక్ష్మి, ఝాన్సీ , సుశీల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలి ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బాణోతు బద్రు నాయక్ , నాగేంద్ర, వీరన్న, నాగేశ్వరావు తది తరులు పాల్గొన్నారు.





# సినీనటుడుమోహన్ బాబును తక్షణమే అరెస్ట్.చేసి కఠినంగాశిక్షించాలి






**టీయూడబ్ల్యూజే( టీజేఎఫ్) జర్నలిస్టు యూనియన్ డిమాండ్ మనస్థిమితంకోల్పోయిఇంటిగుట్టు నురచ్చకెక్కించ్చుకోవడమేకాకుండా మీడియాపైదాడికిదిగటంఅతని దిగజారుడుతనానికి నిదర్శనం దాడికినిరసనగాఖమ్మంలోజర్నలిస్టు లునల్లబ్యాడ్జీలుధరించి నిరసన సినీనటుడుమోహన్.బాబుఒకఉన్మాదగాప్రవర్తించి మీడియాపై చేయిచేసుకోవటం దుర్మార్గంమనీ టీయూడబ్ల్యూజే టి జె.ఎఫ్ జిల్లా అధ్యక్షులుఆకుతోటఆదినారాణ త్రివరంగా ఖండించారు**

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 11:**

ఖమ్మంరాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సినీ నటుడు మోహన్ బాబు తన కుటుంబసభ్యులను కండిషన్లో పెట్టుకోలేక ఒక ఉన్మాదిగా ప్రవర్తించి తన కుటుంబాన్ని బజారుకు ఈర్పడమే కాకుండామీడియాపై చేయి చేసుకోవడం తన కండ కావరంగా.పరిగణలోకి తీసుకొని అతనిపై కఠిన చర్యలు తీసుకొని మీడియాకు క్షమాపణలు చెప్పే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిమీడియా మీడియా ప్రతినిధులు ఖండిస్తున్నారు మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన ఘటనలో జర్నలిస్టులు తీవ్ర గాయాలు పాలయ్యారని, దీనికి కారకులైన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. మోహన్ బాబుది ఉన్మాద చర్య అని, ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే (టీఎజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో యూనియన్ సభ్యులు కదంతొక్కారు. టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో నల్ల జెండాల తో ర్యాలీనిర్వహించారు.అహంకారపూరితంగా మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి అమరవీరుల స్థూపం మయూరి సెంటర్, పాత బస్టాండ్, మీదుగా జిల్లా పరిషత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాల చేతబూనిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం నాయకులు, జర్నలిస్టు ప్రతినిధులు మోహన్ బాబును తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అకారణంగా దాడి చేసిన మోహన్ బాబు జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు.పోలీసు ఉన్నతాధికారులు , రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మోహన్ బాబు, ఆయన అనుచరులు, సెక్యూరిటీ సిబ్బంది మీద కేసులు నమోదు చేసి , కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.. డౌన్ డౌన్ మోహన్ బాబు. జర్నలిస్టు మీద దాడి సిగ్గు సిగ్గు అంటూ ఖమ్మం పట్టణంలో భారీ ర్యాలీ కొనసాగించారు.మోహన్ బాబు పై తక్షణం చర్యలు తీసుకోవాలని , లేదంటే ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ర్యాలీ అనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన జర్నలిస్టు ప్రతినిధులు,నాయకులు ఫిర్యాదు కాపీ అందజేశారు . అకారణంగా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేశారని. మీడియా ప్రతినిధులను గాయపరిచి అవమానపరిచి, న మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.జర్నలిస్టులపై దాడులు సరైనది కాదని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, రాష్ట్ర నాయకులు టీన్యూస్ సాంబశివరావు,అడపాల నాగేందర్ ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్టీవీ ఉదయ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు, నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వర్ రావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందలజగదీశ్, ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు చక్రవర్తి, జానీ పాషా, ముత్యాల కోటేశ్వరరావు, పి పానకాలరావు బిక్కీగోపి, జీవన్ రెడ్డి, సాయి, కొరకొప్పుల రాంబాబు,పిన్ని సత్యనారాయణ,హరీష్, గణేష్, మోహన్, రవి, శ్రీధర్, నర్సింహరావు , నల్లమోతు శ్రీనివాస్ , మురళి, రోషి రెడ్డి , సంతోష్, మందుల వెంకటేశ్వర్లు, నాగేష్, మంద వెంకటేశ్వర్లు, రంజాన్ ,మహిళా జర్నలిస్ట్ రోజా,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట: చెరువులోకి దూసుకెళ్లిన కారు.. ఒకరు మృతి

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. నర్సింహులపేటకు చెందిన ముగ్గురు యువకులు ఈరోజు నర్సంపేటలో ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా మాదన్నపేట చెరువు మత్తడి వద్ద వారి కారు అదుపుతప్పి చెరువులో పడిపోయింది. దీంతో వెంటనే ఇద్దరిని కాపాడగా.. మరో యువకుడు మృతి చెందాడు. పోలీసులు విచారణ చేపడుతున్నారు.





# ప్రమాదకరంగా రోడ్డు ప్రయాణం

**సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి మల్లంపల్లి రోడ్డు జాతీయ రహదారి 365 వెళ్లే రహదారి దర్గాకు పక్కనే ఆనుకొని ఉన్న కల్వర్టు వర్షాలకు కోతకు గురైంది. అధికారులు నామమాత్రంగా రిపేరు చేశారు. కానీ క్రమక్రమంగా కల్వర్టుపై ఉన్న కంకర మట్టి జారి కాలువలో పడిపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.



# నాగల్ గిద్ద పోలీసు అవుట్ పోస్ట్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ..

## నారాయణఖేడ్ సబ్-డివిజన్ పోలీసు అధికారులతో రివ్యు మీటింగ్.

**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డిసెంబర్ 11 సంకల్ప వారిది ప్రతినిధి**

శిక్షణలో భాగంగా నారాయణఖేడ్ సబ్-డివిజన్ కు వచ్చిన ట్రైనీ ఎస్ఐలకు తగు సలహాలు, సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.ఎస్ నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పోలీసు అవుట్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. సందర్శించి, అక్కడ విధులలో ఉన్నటువంటి సిబ్బందికి ఉండవలసిన కనీస వసతులను చెక్ చేయడం జరిగింది. అదేవిధంగా నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ నందు సిబ్బంది నివాసం ఉండటానికి ఏర్పాటు చేసిన బ్యారక్స్ ను ఆయన తనిఖీ చేశారు. సిబ్బందికి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత యస్.హెచ్.ఒ లదే అన్నారు. సిబ్బంది ఎవ్వరూ కూడా దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు చేయకూడదని, తమకు కేటాయించిన పోస్టింగ్ హెడ్ క్వార్టర్ నందు 24తి7 అందుబాటులో ఉండాలని సూచించారు. అవుట్ పోస్ట్ నందు విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, వచ్చి, పోయో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి, గుట్కా, సిగరెట్లు మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేదని అన్నారు. అనంతరం నారాయణ్ ఖేడ్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదిన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ నందు సబ్-డివిజన్ నుండి వీలైనన్ని ఎక్కువ కేసులను రాజీ కుదిరచేలా చూడాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం శిక్షణలో భాగంగా నారాయణఖేడ్ సబ్-డివిజన్ కు వచ్చిన ట్రైనీ ఎస్ఐలతో మాట్లాడుతూ.. బేసిక్ ట్రైనింగ్ లో ప్రతి విషయాన్ని ప్రాక్టికలగా దగ్గరి నుండి చూసి నేర్చుకోవడానికి వీలుంటుందని, ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, సీనియర్ అధికారుల నుండి ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవచ్చు అన్నారు. ప్రతి ఇంక్వెస్ట్, 100 డయల్ కాల్స్ కు ప్రత్యేకంగా వెళ్లాలని ట్రైనీ ఎస్ఐ లకు సూచనలు చేశారు. ఎలాంటి సందేహాలున్న అనుభవజనులైన సీనియర్ అధికారులను అడిగి తెలుసుకోవాలని, అధికారుల సలహాలు చూచనాలు పాటిస్తూ శిక్షణను సమర్ధవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు.

# మధర్ థెరిస్సా జాతీయ సేవ అవార్డు అందుకున్న డోంగ్రీ రవీందర్

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండల కేంద్రానికి చెందిన టీఆర్9 కేబుల్ టీవీ సిర్పూర్(టీ) డివిజన్ రిపోర్టర్ డోంగ్రీ రవీందర్ కి మధర్ థెరిస్సా జాతీయ సేవ అవార్డు ఆదరణ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గొట్టేముక్కల చెన్నకేశవులు అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాసమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగేవరకు టీఆర్9 కేబుల్ టీవీ సిర్పూర్ డివిజన్ రిపోర్టర్ డోంగ్రీ రవీందర్ నిరంతరం పనిచేయడం అభినందనీయమన్నారు.నిజాన్ని నిర్భయంగా వార్తలు రాయడంలో డోంగ్రీ రవీందర్ ముందు ఉంటారని అన్నారు కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజాసంక్షేమే ధ్యేయంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, ప్రజల మన్నలను పొందుతున్న డోంగ్రీ రవీందర్ అని కొనియాడారు ఈ సందర్భంగా డోంగ్రీ రవీందర్ మాట్లాడుతూ ఈ మధర్ థెరిస్సా జాతీయ సేవ అవార్డు నాపై బాధ్యతను రెట్టింపు చేసిందని రాబోయే కాలంలో ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల వాణిని వినిపిస్తానని అన్నారు




# ఇందిరమ్మ ఇండ్ల సర్వే తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 11**

జిల్లాలో అన్ని గ్రామ పంచాయతి లు, మున్సిపాలిటి లలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభమైంది.బుధవారం భూత్పూర్ మండలం కొత్త మల్గర గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం ఇందిరమ్మ ఆప్ ద్వారా సర్వే యర్ వివరాలు ఏ విధంగా చేస్తున్నారు పరిశీలించారు.ప్రజా పాలన లో భాగంగా ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తు లు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్,రేషన్ కార్డ్ నెంబర్ తో ఆప్ లో దరఖాస్తు వివరాలు కనిపిస్తాయి. సర్వే యర్ నిబంధనల మేరకు దరఖాస్తు ధారుని వివరాలు,ఇంటి స్థలం,ఇంటి లోపల, బయట ఫోటో కూడా ఆప్ లోడ్ చేయడం జరుగుతుంది.ప్రభుత్వం సాంకేతిక ను జోడించి ఇందిరమ్మ ఆప్ రూపొందించడం జరిగింది.పంచాయతీ కార్యదర్శి సర్వే చేస్తున్న విధానం రెండు ఇండ్ల లో కలెక్టర్ స్వయంగా పరిశీలించి సూచనలు చేశారు. ఈ నెలాఖరు లోగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణం పి.డి .వైద్యం భాస్కర్,ఎం.పి.డి. ఓ,ఇందిరమ్మ కమిటీల సభ్యులు తదితరులు ఉన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు భేష్

**పాల్వంచ మండలం,తెలంగాణ సమాజం, 11,డిసెంబర్,2024**

మెరుగైన వైద్య సేవలు మరియు నెలకి నూటికి పెరిగిన ప్రసవాల సంఖ్య – సంక్లిష్టమైన ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్ గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి :పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లో గతంతో పోలిస్తే వైద్య సేవలు మరింత మెరుగయ్యాయని ఇందుకు జాతీయస్థాయి %చీూూ% సర్టిఫికేషన్ రావడమే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో సేవలు మెరుగు పడటానికి కృషిచేసిన డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్ మరియు వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. గత నెలలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగి 100 వరకు చేరుకోవటం, ఖరీదైన సంక్లిష్టమైన మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించటం, రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళకు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేష కృషి చేసిన ప్రసూతి వైద్యురాలు డాక్టర్ సరళ, డాక్టర్ సోమరాజు దొర మరియు డాక్టర్ శైలేష్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే రూ.78 లక్షలు ఎమ్మెల్యే డిఎంఎఫ్టీ ఫండ్ తో ఆసుపత్రికి కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయుటకు టెండర్లు పిలవగా, ఆసుపత్రిలో మహిళా శక్తి క్యాంటీన్ , ఓపెన్ జిమ్ త్వరలో ఏర్పాటు కానున్నాయి. ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించడంలో ఎటువంటి సహాయం కావాలన్నా తానున్నాను అని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంవో సోమరాజు దొర మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పొరపాట్లు లేకుండా పక్కాగాగ్రూప్2 2 పరీక్షలు నిర్వహించాలి.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

## డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్ లలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహణ

## పరీక్షసమయంముగిసే వరకు హాల్ విడిచి ఎవరూ బయటికి వెళ్ళవద్దు






**28వేల101మందిఅభ్యర్థులుపరీక్షలు రాసేందుకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం**

**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 11**

ఖమ్మం,గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్జిల్లాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పక్కాగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అధికారులకు అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, గ్రూప్ -2 పరీక్షా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపుకలెక్టర్.మాట్లాడుతూ,షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5-30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు జిల్లాలో మొత్తం 85 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశామని, ఇద్దరు రీజనల్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో 85 పరీక్షా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య రీజినల్ కోఆర్డినేటర్ -1గా 40 పరీక్షా కేంద్రాలు,ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజకుమార్ రీజనల్ కోఆర్డినేటర్- 2గా 45 పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్ పని చేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపిడిఓ లను జాయింట్ రూట్ అధికారులుగా, ప్రతి 3 నుంచి 5 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు తహసీల్దారులను ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులుగా నియమించామని అన్నారు.ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. డిసెంబర్ 14న పరీక్షల నిర్వహణ పై పరీక్షా కేంద్రాల వారిగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లుసమావేశాలునిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం సెషన్ లో 9-30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ లో 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాల లోనికి ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.పరీక్షలు ప్రారంభమైన తర్వాత పరీక్ష కేంద్రాన్ని వదిలి ఎవరూ వెళ్ళకూడదని అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి, సకాలంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని, పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైజెస్, జ్యూవెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్, మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని,చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని , షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్లు వచ్చాయని, వాటిని సరైన అభ్యర్థులకు అందేలా చూడాలని అన్నారు. పోలీస్ బందోబస్తుతోనే ప్రశ్నా పత్రాల తరలింపు ఉండాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవోలు జాయింట్ రూట్ అధికారులుగా వ్యవహరించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఏసీపీ ఎన్. నర్సయ్య, రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి బి. కళావతి బాయి, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, రవాణా శాఖ, పోలీస్ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఎంపీడీఓ., తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు ఉత్సాహంగా ...ఉల్లాసంగా సాగిన సీఎం కప్ క్రీడలు

## మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు డి వై ఎన్ ఓ సత్యవాణి





**తెలంగాణ సమాజం వరంగల్**

**జిల్లా బ్యూరో ప్రతినిధి**

చెన్నారావుపేటలోని సిద్ధార్ధ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ రెండవ రోజు పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి.ఖోఖో, వాలీబాల్ ,కబడ్డీ క్రీడాంశాలలో చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల నుండి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రెండవ రోజు పోటీలకు ముఖ్యఅతిథిగా డివైఎస్ ఓ సత్యవాణి హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ

గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసి మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తుందన్నారు. క్రీడల ద్వారా సమిష్టి భావన పెంపొందుతుందని, సహకార స్ఫూర్తి అలవడుతుందని, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని, వారికి సరైన క్రీడా సౌకర్యాలు, వసతులు కల్పిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, వరంగల్ జిల్లాకు చెందిన ఇరిగేసి అర్జున్ చెస్ లో వరల్డ్ నెంబర్ 2 గా ఉండటమే ఇందుకు తార్కాణమని తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు ఉత్సాహంతో గ్రామ, మండలస్థాయి సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్నారని, ఇదే విధమైన స్ఫూర్తితో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని కోరారు.కబడ్డీ పురుషుల విభాగంలో మొదటి స్థానం ఉప్పరపల్లి, రెండవ స్థానం సిద్ధార్థ హై స్కూల్, కబడ్డీ మహిళల విభాగంలో మొదటి స్థానం అమీనా బాద్, రెండవ స్థానం పాపయ్య పేట, వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి స్థానం అమృ తండా, రెండవ స్థానం సిద్ధార్థ హై స్కూల్, వాలీబాల్ మహిళల విభాగంలో మొదటి స్థానం అమృతండా, రెండవ స్థానం అమీనాబాద్, , ఖోఖో పురుషుల విభాగంలో ప్రథమ స్థానం ఉప్పరపల్లి, ద్వితీయ స్థానం అమృతండా, ఖోఖో మహిళల విభాగంలో మొదటి స్థానం ఉప్పరపల్లి, రెండవ స్థానం చెన్నారావుపేట కేజీబీవీ పొందారని సీఎం కప్ క్రీడల మండల ఇన్చార్జి వీరగోని స్వప్న తెలిపారు.వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న,బిక్షపతి, రమేష్, కమలమ్మ ,మంజుల, నరసింహ నేతృత్వంలో క్రీడా పోటీలు నిర్వహించారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణలో నేరేడు పండ్ల మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఆవరణలో గ్రీన్ ఇండియా చాలెంజ్ జీవవైవిధ్య మహానంది జాతి అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఏఎన్ఎం సరోజన చే నేరేడు పండ్ల మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి వాతావరణం అందించడానికి కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో కొన్ని పూల మొక్కలు పండ్ల మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలను కాపాడితే అవి మనందరినీ రక్షిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు దుండి మహేశ్వరి ముత్తినేని స్రవంతి ఎదురబోయిన ప్రేమలత లావుడియా సునీత బానోత్ చంద్రకళ బానోత్ లక్ష్మి తేజావత్ కవిత మరియు అడేపు రామలక్ష్మి మండ అయిలమ్మ మండ పద్మ గడ్డల ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహం పునఃప్రతిష్టాపన

హైదరాబాద్:డిసెంబర్ 11 తెలంగాణ సమాజం ప్రతినిధి

సికింద్రాబాద్ పరిధిలోని మోండా మార్కెట్ కుమ్మరిగూడలో ముత్యాల మ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని కొందరు దుండ గులు పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ ఘటన అక్టోబర్ 13 ఆదివారం రోజు రాత్రి సమయంలోజరిగింది, ఈ నేపథ్యంలోనే సికింద్రాబాద్ కుమ్మరి గూడలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో దేవత విగ్రహాన్ని పునర్ ప్రతిష్ట కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మ వారి విగ్రహాన్ని వేద పండితుల సమక్షంలో ప్రతిష్టించారు.అదేవిధంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజ లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల విశ్వాసం కాపాడేలా మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని,అన్నారు. దేవాలయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు దేవాలయాలకు విద్రోహం జరిగినప్పుడు అందరం కలిసి ఎదుర్కోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు..



# పాఠశాలకు రాని విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా చూడాలి-ఎన్.శంకర్,మండల విద్యాధికారి





సదాశివపేట డిసెంబర్ 11

తెలంగాణ సమాజం

మండలంలోని కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపూర్,ప్రాథమిక పాఠశాలలు నిజాంపూర్ మరియు మార్కండేయనగర్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ముందుగా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అందించే అల్పాహారం పరిశీలించి రుచి చూడడం జరిగిందని,అల్పాహారం రుచికరంగా ఉండాలని, విద్యార్థులకు వడ్డించే కూరగాయలు తాజాగా లేవని,తాజా కూరగాయలు వండనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. నిజాంపూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మాట్లాడడం జరిగిందని, మార్కండేయ నగర్ పరిసరాలలో గల ఇటుక బట్టీల వద్దకు వెళ్లి, బడికి పేర్లు లేని విద్యార్థులను బడిలో చేర్పించాలని తెలుపడం జరిగిందని,నిజాంపూర్ మరియు మార్కండేయ నగర్ ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా తెలుగు మరియు ఆంగ్లం చదివించి,వ్రాయడం జరిగిందని,గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని తక్కువ సామర్థ్యం కలిగిన విద్యార్థులపై ప్రత్యేక పెట్టి, వారికి కూడా కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా చూడాలని తెలపడం జరిగిందని, బడికి చాలా రోజులుగా రాని విద్యార్థులు వివరాలు తెలుసుకొని, తల్లిదండ్రులకు వద్దకు వెళ్లి ప్రతిరోజు విద్యార్థులను పాఠశాలకు పంపించాలని తెలపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎం లు అరుణ, పుష్పలత,అక్బర్ ఇంచార్జి హెచ్.ఎం అశోక్, ఎస్.ఓ లలిత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్ శంకర్ తెలిపారు.

# సీఎం కప్ మునిపల్లి మండల స్థాయి రెండవ రోజు ఖో-ఖో, వాలీబాల్ క్రీడలు

సంగారెడ్డి జిల్లా మునిపల్లి డిసెంబర్ 11 తెలంగాణ సమాజం ప్రతినిధి

ఖో–ఖో మహిళా విభాగంలో కంకోల్ ప్రథమ స్థానం ఖమ్మం పల్లి ద్వితీయ స్థానం తృతీయ స్థానంలో లోని కలాన్ గ్రామపంచాయతీలు నిలిచాయి.పురుషుల విభాగంలో లింగంపల్లి, మునిపల్లి, ఖమ్మంపల్లి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచాయి .వాలీబాల్ అండర్ 18 బాలుర విభాగంలో లింగంపల్లి, మునిపల్లి ,పెద్ద చల్మెడ ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి .వాలీబాల్ అండర్ 18 బాలికల విభాగంలో మునిపల్లి , కంకోల్, ఖమ్మంపల్లి ,ప్రథమ ,ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచాయని పిడి కర్ణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మన్సూర్ అహ్మద్, సుధాకర్ రెడ్డి ,గీత సురేందర్ , ప్రధానోపాధ్యాయులు శంకర్ బాబు ,కరీం , విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహన్ బాబును అరెస్టు చేయాలి! జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి!!

## టీయుడబ్లుజె(ఐ జేయు) ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిరసన

సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 11

తెలంగాణ సమాజం ప్రతినిధి



హైదరాబాదులో జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబు అతని అనుచరులు భవనశాలపై కట్టని చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద బుధవారం పెద్ద ఎత్తున జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ అహ్మద్ పిలుపుమేరకు ఆందోళన చేపట్టామని జిల్లా అధ్యక్షుడు యాదగిరి వివరించారు.


మోహన్ బాబు కుటుంబ తగాదాలు బయటికి వచ్చినప్పుడు మాత్రమే మీడియా అతని నివాస ప్రాంతానికి చేరుకున్నదని అన్నారు.మీడియాను నియంత్రించే హక్కు ,దాడి చేసే హక్కు మోహన్ బాబుకు గాని ఇతరులకు గాని లేనేలేదని ఆయన అన్నారు.ఇలాంటి దాడుల వల్ల జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే ..సహించేది లేదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ9 జర్నలిస్టు రంజిత్ టీవీ5 వీడియో జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు సమాజ హితానికి పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడికి పాల్పడడం ప్రతి ఒక్కరికి ఫ్యాషన్ గా మారిందని విమర్శించారు మీడియాతో మాట్లాడేటప్పుడు సంయమనంతో వ్యవహరించాల్సింది పోయి నోటి దురుసుతనంతో వ్యవహరించడం కాకుండా భౌతిక దాడులకు దిగడం క్షమించరానిదని అన్నారు ఇలాంటి దాడులు పున రావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే మోహన్ బాబును, అతని అనుచరులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ విచక్షణ కోల్పోయి వ్యవహరించిన మోహన్ బాబుపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి రౌడీ లాగా ప్రవర్తించిన మోహన్ బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడుతామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేయాలి..జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి ...అంటూ నినాదాలు చేశారు.ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మమ్మద్ సిద్ధిక్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, బాల ప్రసాద్ యోగానంద రెడ్డి ,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, మతిన్ ,డేవిడ్, దండు ప్రభు,నాగరాజు గౌడ్, సునీల్, శ్రీరామ్ శేఖర్, శ్రీనివాస్ , పుట్నాల లక్ష్మణ్,ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరి ఫ్, సంతోష్ హరి,శివ , కృష్ణ, పవన్ యూసుఫ్, ఆమేర్‌తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు.

# కలెక్టరేట్‌లో కుక్కల హల్చల్

సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 11 తెలంగాణ సమాజం ప్రతినిధి

కలెక్టరేట్‌లో కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. ఏకంగా మొదటి అంతస్తులోకి చేరి మొత్తం కలయదిరుగుతున్నాయి. దీంతో వివిధ పనులపై కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా వాసులు, కార్యాలయ సిబ్బంది హడలిపోతున్నారు. కుక్కలు లోపలికి రావడమే కాక ఏకంగా మొదటి అంతస్తులోకి చేరడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు సిబ్బంది. ఇప్పటికే జిల్లాలో కుక్కలు రెచ్చిపోయి కరుస్తున్నాయి. వందల సంఖ్యలో కుక్కల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కుక్కలను నియంత్రించి తమను కాపాడాలని జిల్లా వాసులు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు ఇస్తుంటారు. ఇప్పుడు కలెక్టరేట్‌లోనే కుక్కలు స్వైరవిహారం చేస్తుంటే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నిస్తున్నారు ఈ దృశ్యం చూసిన జిల్లా వాసులు.





# న్యాల్ కల్ మండల.."తపస్ అధ్యక్షుడిగా కృష్ణ"..!





న్యాల్ కల్, డిసెంబర్ 11, (తెలంగాణ సమాజం) :

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) న్యాల్ కల్ మండల అధ్యక్షుడిగా పీ.కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మామిడిగి గ్రామంలో తపస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మామిడిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా హిందీ పాఠ్యాంశం బోధించే ఉపాధ్యాయుడు పి.కృష్ణను అధ్యక్షుడిగా,న్యాల్ కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల పాఠ్యాంశం బోధించే స్కూల్ అసిస్టెంట్ కే.రామును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జూలై 2024లో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల కారణంగా అప్పటి కార్యవర్గంలో పలువురు బదిలీపై వెళ్లడంతో తాజాగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తపస్ శ్రేణులు శేఖర్, విజయ్ కుమార్, తుకారం, తుక్కప్ప, సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంచు మోహన్ బాబు పై కేసు నమోదు?

హైదరాబాద్:డిసెంబర్ 11 తెలంగాణ సమాజం

మంగళవారం రాత్రి మంచు మనోజ్ తన భార్య భూమా మౌనికతో కలిసి జల్‌పల్లి లోని తన నివాసానికి రావడంతో వివాదం చోటుచేసుకుంది. తన ఏడు నెలల చిన్నారి లోపల ఉందని మనోజ్ విజ్ఞప్తి చేసినప్పటికీ సెక్యూరిటీ సిబ్బంది వారిని లోపలికి రాకుండా అడ్డుకున్నారని, గేట్లకు తాళాలు వేసి వేసారట. బలవంతంగా లోపలికి వెళ్లడంతో పరిస్థితి మారిపోయింది. కొద్దిసేపటికే మనోజ్ చిరిగిన చొక్కాతో, గాయాలతో కనిపించాడు.ఈ సమయం లో ఘటనను కవర్ చేసేందుకు మీడియా వారు వెళ్లారు. అదే సమయంలో మోహన్ బాబు ఓ జర్న లిస్టు మైక్ లాక్కొని వారిపై దాడికి పాల్పడ్డారూ. ఆ దాడిలో మీడియా ప్రతినిధికి తీవ్ర గాయాలు అయినట్టు తెలుస్తుంది. ఇందుకుగాను తాజాగా మంచు మోహన్ బాబు పై కేసు నమోదు చేశారు. ఆయనపై 118 సెక్షన్ కింద షహర్ పహాడీ పీఎస్ లో కేసు నమోదు చేశారు. ఈ విషయానికి గాను మోహన్ బాబు వ్యతిగత విచార ణకు హాజరు కావాలని రాచకొండ సీపీ నోటీసులు జారీ చేసారు.అయితే ఒకవేళ మోహన్ బాబు నేరం చేసినట్టు రుజువైతే ఈ కేసుకు గాను మోహన్ బాబుకి మూడేళ్ళ జైలు శిక్ష పడే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నా యి. మరోవైపు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వీడియో జర్నలి స్టుల సంఘం మోహన్ బాబు పై చర్యలు తీసుకో వాలని, డిమాండ్ చేస్తున్నాయి.





# నా తల్లి ఆస్పత్రిలో లేదు

## మాట్లాడటానికి నేను సిద్ధం - మంచు మనోజ్



టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. తాజాగా ఈ కేసులో మంచు మనోజ్ రాచకొండ సీపీ ఎదుట విచారణకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతిలో వినయ్ చేసే పనులు తనకు నచ్చడం లేదన్నాడు. నా తల్లి ఆస్పత్రిలో లేదు.. ఇంట్లోనే ఉన్నారు..నా తల్లి ఆస్పత్రిలో ఉన్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కూర్చుని మాట్లాడుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. మిగితా విషయాలు తర్వాత మాట్లాడుతానంటూ చెప్పాడు మనోజ్. కాగా పోలీసుల నోటీసులను సవాలు చేస్తూ మోహన్ బాబు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశాడు. తనకు భద్రత కల్పించాలని కోరాడు. కాసేపట్లో పిటిషన్‌పై విచారణ జరుగనుంది. మంచు కుటుంబంలో ఇంటి గొడవలు కాస్తా పోలీసు కేసులు, ఘర్షణలకు దారితీశాయి. మంగళవారం జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద కొనసాగిన హైడ్రామాలో రాత్రి అక్కడికి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడం ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ దాడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్టులు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ఆందోళనకు దిగారు.

# పెళ్లికి సిద్ధమైన సమంత

## 2025 ప్రేమించే భాగస్వామి అంటూ పోస్టు

స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.



# పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది. ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు. సమంతతో నాగ చైతన్య విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత శోభితతో రిలేషన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఈ నెల 4న సంప్రదాయబద్దంగా పెళ్లి చేసుకున్నారు. పెద్దగా సందడి లేకుండా సింపుల్‌గా పెళ్లి చేసుకున్నారు.

# మోహన్‌బాబు స్థిమితంగా లేరు : ఆస్పత్రి వైద్యులు



మంచు మోహన్ బాబు మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఇవాళ హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. మోహన్ బాబు ఆరోగ్య పరిస్థితి స్థిమితంగా లేదని తెలిపారు. 'మోహన్ బాబు స్థిమితంగా లేరు. మానసికంగా బాధపడుతున్నారు. ఏం జరుగుతోందో అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. ఆయన ఎడమ కంటి కింద కమిలినట్టు గాయమైంది. కుడివైపు కంటి కింద వాపు గుర్తించాం. ఇవాళ సిటిస్కాన్ చేయబోతున్నాం. ఆయన హైబీపీతో బాధపడుతున్నారు. హార్ట్ రేట్ కూడా ఎక్కువగా ఉంది. మరో రెండు రోజులు ఆయనకు ఆసుపత్రిలో చికిత్స చేయాల్సిన అవసరం ఉంది' అని కాంటినెంటల్ వైద్యులు వెల్లడించారు.

# నాన్న అంటే ఎంతో ఇష్టం

## మంచు మనోజ్ పోస్టు వైరల్

ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే తాజాగా మీడియాతో మాట్లాడిని మంచు మనోజ్ నాన్న అంటే తనకు ప్రాణం అని. మా నాన్న నాకు ఎప్పటికి దేవుడే అంటూ ఎమోషనల్ అయ్యాడు. అంతేగాకుండా.. మా నాన్నను అన్న విష్ణు.. వినయ్ అనే వ్యక్తి కలిసి ట్రాప్ చేసి.. నా నుంచి అతడిని దూరం చేస్తున్నారని తెలిపాడు. అయితే మోహన్ బాబు ప్రస్తుతం ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన దాడిలో అస్వస్థతకు గురవ్వడంతో మోహన్ బాబు ఆస్పత్రిలో చేరాడు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని.. గుండె కొట్టుకోవడంలో హెచ్చుతగ్గులు ఉన్నాయని వైద్యులు తెలిపారు. ఇదిలావుంటే మంచు మనోజ్‌కి తన నాన్నంటే ఎంత ప్రేమనో చెప్పడానికి అతడు క్రియేట్ చేసిన ఒక పాత వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# అభిమానులకు అజిత్ విజ్ఞప్తి



తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాకు 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.